

ప్రజాజ్యోతి
ఖమ్మం
సోమవారం 4-3-2024 పేజీలు : 6

## రేపు, ఎల్లుండి ఖమ్మం జిల్లాలో
# మంత్రి పొంగులేటి పర్యటన



**ఖమ్మం ప్రతినిధి మార్చి 3 ప్రజా జ్యోతి** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఈనెల 4,5వ తేదీల్లో ఖమ్మంజిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.

మిగతా 4లో...



## రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే
# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలను చూస్తుంటే జాలేస్తున్నది
- బడ్జెట్లో విద్యకు పెద్దపీట వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
- ఒకే చోట ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల పాఠశాలల నిర్మాణం
- ఎండవల్లిలో పారిశ్రామిక వాడ ఏర్పాటు
- పర్యాటక ప్రాంతంగా జాలుముడి ప్రాజెక్టు అభివృద్ధి
- బి.టి రోడ్లకు శంకుస్థాపన చేసిన డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క

**మధిర మార్చ్ 3 ప్రజాజ్యోతి**
ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పది సంవత్సరాల అధికారంలో ఉండి అమలు చేయని గత బి ఆర్ ఎస్ పాలకులు మూడు నెలలు పూర్తికాని కాంగ్రెస్ ప్రభుత్వం పై గ్యారంటీలు అమలు చేయడం లేదని విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలను చూస్తుంటే జాలేస్తున్నదని ఎద్దేవా చేశారు. ఆదివారం మధిర నియోజకవర్గంలోని మధిర మండలంలోని రొంపిమల్ల, జాలుముడి ప్రాజెక్టుల వద్ద బిటి రోడ్డులకు శంకుస్థాపన చేసిన



ఆనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యాక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజలకు ఇచ్చిన మాట కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిబద్ధతతో పని చేస్తున్నదని వివరించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరుగ్యారంటీల అమల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు రవాణా పథకం ప్రవేశపెట్టామన్నారు. ఇప్పటి వరకు 19 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సులో జీరో టికెట్స్ తీసుకున్నారని చెప్పారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షల రూపాయలకు పెంచడం, మహిళలకు 500 రూపాయలకే సిలిండర్ ఇవ్వడం, అర్హులైన లబ్ధిదారులకు 200 ల యూనిట్ల వరకు ఉచితంగా గృహ విద్యుత్ ను అందిస్తున్నామని వివరించారు. కాంగ్రెస్ పార్టీ చేయగలిగిన వాటికే మాట ఇస్తుందని, ఇచ్చిన మాటను కచ్చితంగా అమలు చేసి తీరుతుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో రాష్ట్రంలో 25వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు.

మిగతా 6లో...

## పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, మెనూ బిల్లులు
# విడుదల చేయాలి

**పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి గోకినపల్లి మస్తాన్**



2

## ప్రకాశరావు ఆశయాలను
# కొనసాగిద్దాం

**సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్**



**బోనకల్, మార్చి 03, ప్రజాజ్యోతి:** పేద ప్రజల అభ్యున్నతి కోసం, బడుగు బలహీన వర్గాల బాగుకోసం సర్వస్వాన్ని త్యాగం చేసిన ప్రకాశరావు ధన్యజీవి అని సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని మేఘ శ్రీ హస్పటల్ నూతన బిల్డింగ్ ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దీనితో పాటు ప్రతి నెల మొదటి ఆదివారం బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం నిర్వహించే...

మిగతా 5లో...



## ధరణి పెండింగ్ దరఖాస్తులను
# వెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్**

**ఖమ్మం ప్రతినిధి మార్చి 3 ప్రజా జ్యోతి** ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్, కలెక్టరేట్ పర్యవేక్షకులు, ధరణి పర్యవేక్షకులతో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై మార్చి 1 నుండి ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో ప్రత్యేక డ్రైవ్ కు ముందు 10265 ధరణి దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నట్లు ఆయన అన్నారు. ఇప్పటివరకు క్షేత్ర, రికార్డ్స్ నమోదు పరిశీలనల అనంతరం ప్రత్యేక డ్రైవ్ లో 1300 దరఖాస్తులు పరిష్కరించినట్లు ఆయన అన్నారు. వీటిలో 800 దరఖాస్తులను ఆమోదించి, రైతులకు పాస్ బుక్ ల జారీకి సిఫారసు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆర్డీవో, కలెక్టరేట్ కార్యాలయాల్లో ఆదివారం కూడా ప్రత్యేక డ్రైవ్

మిగతా 6లో...

# పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ లను ఓడించాలి

## - బీఆర్ఎస్ , బీజేపి పార్టీలు డిల్లీ కి దోస్తీ గల్లిలో లొల్లి నాటకం



**కొణిజర్ల మార్చి 4 ప్రజాజ్యోతి :** కొణిజర్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు లేకున్నా రాష్ట్రాలు అభివృద్ధి చేసాం. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన బిల్లులన్నింటికి కే.సి.ఆర్. వంత పాడాడు. కేంద్ర ప్రభుత్వం 3 నల్ల చట్టాలను ప్రవేశ పెట్టినప్పుడు బిఆర్ఎస్ పార్టీలు ఎందుకు నోరువిప్పలేదు. బయటికి మాత్రం ఆ నల్ల చట్టాలను విమర్శిస్తున్నట్టు దొంగనాటకాలు ఆడిన బీఆర్ఎస్ పార్టీ, బీజేపి పార్టీలు డిల్లీ కి దోస్తీ గల్లిలో లొల్లి అన్నట్టుగా నాటకాలు చేస్తున్నారు. మీరు ఎన్ని పేర్లు మార్చిన కాంగ్రెస్ పార్టీకి ఒరిగేది ఏమి లేదు బీజేపి బీఆర్ఎస్ పార్టీలు ఒక తాను ముక్కలే.రాష్ట్రములో 10 సంవత్సరాల నుండి బీఆర్ఎస్ పార్టీ అవినీతికి అండగా బీజేపీ ఉంటుదని ఎద్దేవా చేశారు. 10 సంవత్సరాల ప్రధాని అప్రజాస్వామ్య పాలనకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంది, రాష్ట్రము లో బీఆర్ఎస్ కు వీఆర్ఎస్ ఇచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు. దేశంలో అవినీతి పోవాలంటే, ప్రజాస్వామ్యం బ్రతకాలంటే, రాజ్యాంగం నిలవాలంటే కాంగ్రెస్ గెలవాలి అన్నారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలన్నారు. ఖమ్మం విప్లవాల గడ్డ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని ప్రజలను కోరారు. రాచరిక పాలనకు చరమగీతం పాడాలి ఖమ్మం పోరాటాల గడ్డ, మరోసారి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. ఖమ్మం జిల్లా ప్రజలను మోసం చేసిన బీజెపి, బీఆర్ఎస్ లకు తగిన గుణపాఠం నేర్పాలని కోరారు. ప్రజలకిచ్చిన హామీలను నెరవేరుస్తూ అనుదినం ప్రజల్లో ఉంటున్నాం. ఆరు గ్యారంటీలానే కాదు ఇన్నాళ్ళు ఆదరణకు నోచుకోని ప్రజల ఆక్రందనలను అర్థం చేసుకొని యుద్ధ ప్రాతిపదికన జిల్లాలోని సమస్యలను పరిష్కరిస్తున్నాం. స్థానికంగా జరిగిన అవినీతిని త్వరలో బట్ట బయలు చేస్తాం. కే.సి.ఆర్ కాలంలో మాటలు పడిపోయిన లీడర్లందరూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. ఒక్కసారి గతంలో ఖమ్మం కు జరిగిన అన్యాయం గురించి మీరు ఎందుకు పెదవి విప్పలేదో ఆత్మ విమర్శ చేసుకోండి. ప్రజలు వీరికి కర్రు కాల్చి మరోసారి వాత పెట్టే రోజులు ముందున్నాయని అన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, మెనూ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

## పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి గోకినపల్లి మస్తాన్



**తిరుమలాయపాలెం, మార్చి 3, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల పరిధిలోని తిప్పారెడ్డిగూడెం గ్రామం లో ఆదివారం పిడిఎస్ యు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్ యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి బి మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న మెనూ బిల్లులను విడుదల చేయాలి, పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ను విడుదల చేయాలని, అద్దె భవనాలలో నడుపుతున్న గురుకులాలకు సొంతభవనాలను ఏర్పాటు చేయాలి అని, నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని, పెండింగ్లో ఉన్న మెనూ బిల్లులను విడుదల చేయాలని, పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలి, విద్యార్థుల దగ్గర నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి, ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయాలి, ఖమ్మం జిల్లాలో జనరల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని, ఎస్ ఆర్ బి జి ఎన్ ఆర్ పి జి విద్యార్థులకు ప్రత్యేక బిల్డింగును ఏర్పాటు చేయాలి, స్కూల్ లలో మధ్యాహ్నం భోజనం వండే కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలి, పెరిగిన ధరలు అనుకూలంగా హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలను పెంచాలి, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో విద్యా రంగానికి 30% నిధులు కేటాయించకపోవడం అనేది చాలా బాధాకరం అని, మెనూ బిల్లులు పడక, మెనూ బిల్లులు సరిపోక హాస్టల్ విద్యార్థులు అనేక ఇబ్బందులు గురవుతున్నారు కావున హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలను పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, విద్య రంగ సమస్యలను పరిష్కరించని యెడల పి డి ఎస్ యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు తిప్పారెడ్డిగూడెం గ్రామ నాయకులు మల్లేష్, పవన్, కిట్టు, సర్వేందర్, మహేష్, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## ధన్యజీవి పాకాల పాటి హనుమయ్య

### ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



ప్రజాజ్యోతి, మార్చి 3 – ఏన్కూర్.

ధన్యజీవి పాకాల పాటి హనుమయ్య అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మండల పరిధిలోని నూకలంపాడు గ్రామానికి చెందిన పాకాల పాటి హనుమయ్య అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కోనంనేని సాంబశివరావు ఆదివారం ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబానికి అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. హనుమయ్య మరణం పార్టీకి తీరనిలోటని ఆయన పేర్కొన్నారు. హనుమయ్య సిపిఐ పార్టీకి ఎంతో కృషి చేశారని ఆయన కొనియాడారు. గ్రామంలో పార్టీ అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని ఆయన తెలిపారు. ఆయన పార్టీకి తుది శ్వాస వరకు పనిచేశారని ఆయన మరణం పార్టీకి తీరనిలోటని ఆయన పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళు లర్పించిన వారిలో జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్,మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు తెప్పాల సత్యం, అమరనెని వీరభద్రం, గ్రామ నాయకులు నల్లపటి నరసింహారావు, కృష్ణయ్య, బద్రియ, రుక్కాయ, అంజీ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం డిస్ట్రిక్ట్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ నూతన ఆఫీస కార్యాలయాన్ని ప్రారంభించిన డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్



**ఖమ్మం మార్చి 3 ప్రజా జ్యోతి**

ఖమ్మం నగరంలో వైరా రోడ్డు సమీపంలో ఖమ్మం డిస్ట్రిక్ట్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ నూతన ఆఫీస్ కార్యాలయాన్ని ప్రముఖ చిన్న పిల్లల డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ ప్రారంభించారు . ల్యాబ్ టెక్నీషియన్స్ అందరూ ఒక యూనిట్ గా ఉండి వారి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు . అర్హులైన ల్యాబ్ టెక్నీషియన్లకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళల్లో ఉంటాయన్నారు . డాక్టర్లు మరియు సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ లతో ఐక్యమత్యంగా , కలిసిమెలిసి ఉండాలి అన్నారు . లీడ్ తీసుకుని సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ లతో సమావేశాలు నిర్వహించి ట్రైనింగ్ క్యాంపులు పెట్టి వారి సలహా సూచనలు తీసుకోవాలన్నారు . ఈ అసోసియేషన్ మరింత బలోపేతంగా ముందుకు కొనసాగాలని ఆకాంక్షించారు . ఈ సందర్భంగా ల్యాబ్ టెక్నిషన్ అందరికీ హార్థిక శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ గుండెపోటు నరేష్ , వైస్ ప్రెసిడెంట్ వినయ్ కుమార్ , సెక్రటరీ క్రాంతికుమార్ , లవ్ కుమార్ , ట్రీజరర్ వంకాయల నవీన్ మరియు ల్యాబ్ టెక్నీషియన్స్ అందరు పాల్గొన్నారు.

# వైభవంగా చర్లపల్లిలో దేవతల విగ్రహాల ప్రతిష్ట

**కారేపల్లి, మార్చి3, ప్రజా జ్యోతి**




సింగరేణి మండలం చర్లపల్లి లో నూతనంగా నిర్మించబడిన శ్రీ దాసాంజనేయ స్వామి వారి దేవస్థానము నందు ఆదివారం శ్రీ మహాగణపతి, శ్రీ నాభిశిల, బొడ్రాయి, ముత్యాలమ్మ, పోతురాజు దేవతా విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం గ్రామస్తులు, చందా దారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీ దాసాంజనేయ ఆలయ అభివృద్ధి కమిటీ, చర్లపల్లి గ్రామస్తుల ఆధ్వర్యంలో మూడు రోజులపాటు అనేక రకాల పూజలు నిర్వహించి ఆదివారం ప్రతిష్ట కార్యక్రమాలు అంగరంగ వైభవంగా చేపట్టారు. మంగళ వాయిద్యాలతో మంగళ తోరణాలు కట్టడంతో పాటు గోపూజ, స్వామి వార్ల విగ్రహాలను గ్రామంలో ఊరేగించడం వంటి వంటి పలు పూజలు నిర్వహించామని తెలిపారు. అదేవిధంగా రెండవ రోజు ప్రాతఃకాల అర్చన, వేద పారాయణ, మూలమంత్ర అనుస్థానములు, నీ రాజన మంత్రపుష్పములు చతుర్వేద పారాయణ, తీర్థ ప్రసాదాల వితరణ కావించడం జరిగిందన్నారు. ఇక చివరి రోజైన ఆదివారం ఉదయం యంత్రమూర్తి స్థాపన ( స్వామివారి ప్రతిష్ట), ప్రత్యేక పూజలు అనంతరం మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం తరువాత గ్రామంలో అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమాలన్నీ బ్రహ్మశ్రీ తాటికొండల ఆదిత్య అనంతరామ శర్మ ఆధ్వర్యంలో పలువురు బ్రాహ్మణోత్తములచే నిర్వహించగా గ్రామంలోని అనేకమంది దంపతులు ఈ పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ఉరిపెట్టుకొని గ్రానైట్ కార్మికుడు ఆత్మహత్య

**ముదిగొండ మార్చి 03(ప్రజా జ్యోతి)**



మండల కేంద్రమైన ముదిగొండ పారిశ్రామిక ప్రాంతంలో కల్పన గ్రానైట్ నందు ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రితేష్ కుమార్ గౌతమ్(24) అనే కార్మికుడు పనిచేస్తున్నారు. అవివాహి తుడుగా ఉన్న రితేష్ కుమార్ గౌతమ్ ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురై జీవితం మీద విరక్తితో కల్పన గ్రానైట్ ప్రాంతంలో ఆదివారం తెల్లవారుజామున చెట్టుకి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై గజ్జల నరేష్ తెలిపారు.

## నేడు ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం

**పాల్గొననున్న ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,సతీమణి నందిని విక్రమార్క**

**బోనకల్,మార్చి 03, ప్రజాజ్యోతి**

మండల కేంద్రంలో డిసిసిబి బ్యాంక్ పైన నూతనంగా ఏర్పాటు చేయబడిన ప్రెస్ క్లబ్ కార్యాలయ సోమవారం ఉదయం పదకొండు గంటలకు ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి,విద్యుత్,ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి పాల్గొననున్నట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వేలాద్రి కార్యవర్గ సభ్యులు తెలిపారు.కావున మండల, అధికారులు,ప్రజా ప్రతినిధులు,మీడియా మిత్రులు ప్రతి ఒక్కరు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## మండల మున్నూరు కాపు సంఘం అడహా క్ కమిటీ ఎన్నిక

**కారేపల్లి, మార్చి 3 ప్రజా జ్యోతి:**



సింగరేణి మండల మున్నూరు కాపు సంగం అడహాక్ కమిటీ ఎన్నుకోవడం జరిగిందని పగడాల మంజుల అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన కారేపల్లి లో పగడాల మంజుల అధ్యక్షతన మండల మున్నూరు కాపు కులస్తుల ముఖ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈరోజు మండలంలోని ముఖ్యుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో అడహాక్ కమిటీని 9 మంది సభ్యులతో ఏర్పాటు చేశాము అధ్యక్షులుగా గమిడి నరసింహారావు, ముత్యాల సురేష్ కార్యదర్శి, వాకాటి సురేష్ కోశాధికారి, గణితి రామారావు, ఇప్ప సత్యం, పగడాల నాగేశ్వరరావు, ఉంగరాల సుధాక ర్, హనుమకొండ నరేష్, నూకల శ్రీధరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ మే నెల చివరి వరకు మండలంలోని అన్ని గ్రామాలలో కాపు గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తారు. అనంతరం మండల శాశ్వత కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు మాట్లాడుతూ మున్నూరు కాపుల ఐక్యతకు, సమానత్వానికి పాటుపడతామని, వారి సాధక బాధలకు మండల కమిటీ తరఫున అండదండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు. మండల కమిటీ సభ్యులుగా మమ్మల్ని ఎన్నుకున్నందుకు మండలం మున్నూరు కాపు సంఘం కులస్తులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు.

## ఈద్గా ప్రారంభోత్సవం

**చింతకాని... మార్చి 3(ప్రజాజ్యోతి)**



మండలం పరిధిలోని తిమ్మినేని పాలెం గ్రామంలో ఈద్గా ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఖమ్మం నగరంలో పల్స్ హాస్పిటల్ యాజమాన్యం షేక్ నిజాంఅలీ, డాక్టర్ అన్వర్, షేక్ ఏజాజ్ ఆర్థిక సహకారంతో ఈద్గా నిర్మాణం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తిమ్మినేనిపాలెం గ్రామ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ రఘు, ఎంపీఓ సురేష్ బాబు

**కల్లూరు మార్చి 03(ప్రజా జ్యోతి):** మండల వ్యాప్తంగా జరిగిన పల్స్ పోలియో కార్యక్రమం వైద్యాధికారులు డాక్టర్ నవ్యకాంత్,డాక్టర్ ఇస్రత్ తబుసం ఆధ్వర్యంలో జరిగింది.కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎంపీపీ బీరవల్లి రఘు ఎం.పి.ఓ సురేష్ బాబు ఆదివారం ప్రారంభించారు. ఆశా కార్యకర్తలు అంగన్వాడీ సిబ్బంది ఆరోగ్య సిబ్బంది, ఐదు సంవత్సరాల లోపు వయసున్న చిన్నారులు అందరికీ పోలియో చుక్కల మందు వేయడం జరిగింది.మండల వ్యాప్తంగా మొత్తం 51 పోలియో చుక్కల కేంద్రాలు ఉండగా వాటిని నాలుగు రూట్లుగా విభజించి పర్యవేక్షించడం జరిగినది.రెండు మొబైల్ టీములు ఇటుక బట్టీలు,సంచార జాతులు మొదలగు హైరిస్క్ ఏరియాలలో గుర్తించిన పిల్లలకు కూడా పోలియో చుక్కలు వేయడం జరిగింది. కల్లూరు మండల వ్యాప్తంగా ఐదు సంవత్సరాలలోపు పిల్లలు 3410 మంది ఉండగా వారిలో 3341 మందికి సుమారుగా 98% పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగినది.మిగిలిన వారికి



సోమ,మంగళవారాలలో పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని వైద్యులు డాక్టర్ నవ్య కాంత్ డాక్టర్ ఇస్రత్ తబుసం అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు కొండూరు కిరణ్, మాదిరాజు లక్ష్మణ్ రావు వైద్య సిబ్బంది రామారావు,స్వర్ణలత,పద్మ రఘునాథ బంజరలో ఆశాలు జానపాటి సావిత్రి,శారద అంగన్వాడీ టీచర్లు రేవతి, ప్రియాంక పాల్గొన్నారు.

# సింగరేణి మండలంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ విస్తృత పర్యటన

**పలు గ్రామాల్లో సిసి రోడ్ల శంకుస్థాపన దైవ పూజ లో పాల్గొన్న ఎమ్మెల్యే**

**కారేపల్లి, మార్చి3, ప్రజా జ్యోతి**

తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిలో కాంగ్రెస్ మార్క్ మొదలైందని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. ఆదివారం సింగరేణి మండలంలో విస్తృతంగా పర్యటించారు. మండల పరిధిలోని ఎర్రబోడు, మాణిక్యారం, చీమలపాడు, రేలకాయలపల్లి, గేటు రేలకాయలపల్లి పంచాయతీలలో పర్యటించి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మంజూరైన సిసి రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనకు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాలలో రాందాస్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి పాలనలో కొత్తవరవడి సృష్టిస్తుందన్నారు. అందులో భాగంగానే ప్రధాన హామీలైన ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు ప్రత్యేకమైన శ్రద్ధ చూపుతుందన్నారు. ఇప్పటికే రెండు గ్యారెంటీల అమలు చేసిన ప్రభుత్వం ఇటీవల కాలంలో 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందజేసే పథకాన్ని ప్రారంభించింది అన్నారు. ప్రస్తుతం 200 యూనిట్ల వరకు గృహ అవసరాలకు వాడుకునే వారికి బిల్లు లేకుండానే ఉచిత కరెంటు అందజేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. మరి కొన్ని రోజులలోనే ప్రతి కుటుంబం కలగన్న సొంత ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేసే కార్యక్రమం ప్రారంభం కాబోతుందన్నారు. సంక్షేమ పథకాలను అమలుపరుస్తూనే ప్రభుత్వం ఏర్పడిన సుమారు 80 రోజులలోపే సింగరేణి మండలం లో రెండు కోట్ల రూపాయలతో సిసి రోడ్డు నిర్మించేందుకు నిధులు మంజూరు అయ్యాయన్నారు. మరొక నెల తర్వాత మరికొన్ని నిధులతో సిసి రోడ్లు నిర్మాణాలు చేపడతామన్నారు. సోనియా గాంధీ తెలంగాణ ప్రజల కష్టాలు తీర్చేందుకు ప్రవేశపెట్టిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తూ ఇందిరమ్మ రాజ్యాన్ని ప్రజలకు అందిస్తుందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం మొదలుపెట్టిన నాటినుండి నేటి వరకు సుమారు 17 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారంటే సంక్షేమం పైన ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి కనిపిస్తుందన్నారు. పోడు భూముల్లో బోర్లు వేసుకునేందుకు గిరిజనులతో పాటు గిరిజనేతరులకు అవకాశం కల్పిస్తామని ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీ లో భాగంగా ఇప్పటికే అసెంబ్లీలో ఈ అంశం పైన మాట్లాడి ప్రత్యేకంగా ఐటిడి అధికారులతో ముగ్గురు మంత్రుల సమక్షంలో అటవీశాఖ అధికారులతో మాట్లాడడం



జరిగిందన్నారు. ప్రభుత్వం అందించే గిరి వికాస్ బోర్లను ఎవరూ అడ్డుకోవద్దని ప్రభుత్వం అటవీ శాఖ అధికారులకు ఇప్పటికే తెలిపిందన్నారు. సింగరేణి మండలంలో అధికారులతో సైతం మాట్లాడానని బోర్లను అడ్డుకుంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని అన్నారు. చీమలపాడు ఘటనలో బాధితుల తరఫున పోరాడానని, బాధితుల పక్షాన జిల్లా ప్రధాన ఆసుపత్రిలో నష్టపరిహారం చెల్లించాలని చేసిన ధర్నాకు లొంగిన ఆనాటి ప్రభుత్వం బాధితులకు కంటి తుడుపు చర్యగా నష్టపరిహారం చెల్లించిందన్నారు. పోడు భూములకు పట్టాలు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ సొంతమని మళ్లీ అర్హులైన వారందరికీ పోడుపట్టాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాంకుడోత్ జగన్ నాయక్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ బానోత్ హీరాలాల్, ప్రత్యేక అధికారి రామకృష్ణ, పంచాయతీరాజ్ అధికారి వాసు, సీఐ బి తిరుపతిరెడ్డి, కారేపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, మండల పార్టీ అధ్యక్షుడు తలారి చంద్ర ప్రకాష్, రాష్ట్ర మహిళా టీపీసీసీ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, ఎస్టి, ఎస్సీ, బిసి, మైనారిటీ సెల్ అధ్యక్షులు వాంకుడోత్ గోపాల్ నాయక్, మేదరి టోనీ, బొల్ల రమేష్, తాజుద్దీన్, నాయకులు బానోత్ దేవ్లా నాయక్, బానోత్ రామ్మూర్తి నాయక్, దారావత్ వినోద్, గడ్డం వెంకటేశ్వర్లు, సట్టు వీరభద్రం, ఈసాల నాగేశ్వరరావు, తోటకూరి శోభారాణి, మాలోత్ బాసింగ్, చందర్, కడియాల సుధాకర్, గన్యా, భూక్య రాంబాబు, తోటకూరి రాంబాబు, చాగంటి వెంకటేశ్వర్లు, ఈదర చలపతి, కొర్లపాటి కృష్ణమూర్తి, కుర్సం సత్యనారాయణ, బానోతు సక్రాం, మేదరి రాజా, భూక్య వాచ్యా, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజమే లక్ష్యం

**డాక్టర్ బి. సురేష్**

**కారేపల్లి,ఫిబ్రవరి 3, ప్రజా జ్యోతి :**

పోలియో రహిత సమాజానికై పుట్టిన బిడ్డ మొదలుకొని ఐదు సంవత్సరాల లోపు చిన్నారులందరికి పోలియో చుక్కలు వేయించాలని డాక్టర్ సురేష్ అన్నారు.ఆదివారం మండల వ్యాప్తంగా పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా 0-5ఏండ్లలోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేసేందుకు మండల



వ్యాప్తంగా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.పోలియో చుక్కలు వేయించుకొని పిల్లలకు నాలుగు,ఐదు తేదీలలో ఇంటింటికి తిరిగి పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయురాలు, ఆయాలు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

## పల్స్ పోలియో కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్

**తిరుమలాయపాలెం, మార్చి 3, ప్రజాజ్యోతి :** మండల కేంద్రంలో ఆదివారం పి హెచ్ సి ఆధ్వర్యంలో జరుగు పల్స్ పోలియో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ పాల్గొని తిరుమలాయపాలెం మండల కేంద్రంలో పల్స్ పోలియో కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ పోలియో రహిత సమాజమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని స్వచ్ఛంద సంస్థలు కృషి చేస్తున్నాయని, మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది , ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు అర్హులైన ఐదు సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయ్యాలని , గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శాఖ



అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలనీ అన్నారు. పల్స్ పోలియో రహిత సమాజం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు బెల్లం శ్రీనివాస్ , స్థానిక ప్రజాప్రతినిధులు, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజానికై ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి : జిల్లా కలెక్టర్ వి పి గౌతం



**ఖమ్మం ప్రతినిధి మార్చి,03 ప్రజా జ్యోతి.** పోలియో రహిత సమాజానికై పుట్టిన బిడ్డ మొదలుకొని ఐదు సంవత్సరాల లోపు చిన్నారులందరికి పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ వి. పి. గౌతమ్ అన్నారు. ఆదివారం ఖమ్మం నగరం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన కేంద్రంనందు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్స్ పోలియోలో కార్యక్రమంలో భాగంగా 0-5 ఏండ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు ఇతర ప్రాంతాలలో తగిన ఏర్పాట్లు చేసినట్లు. ఇందు కోసం జిల్లా వ్యాప్తంగా హెల్త్ సెంటర్లు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, లైబ్రరీలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పోలియో చుక్కలు పంపిణికై జిల్లా వ్యాప్తంగా 1.30 లక్షల మంది చిన్నారులు ఉన్నట్లు వైద్య, ఆరోగ్య శాఖ ద్వారా గుర్తించడం జరిగిందని, వారందరికీ పోలియో చుక్కలు అందించేందుకు వైద్య ఆరోగ్య, సంక్షేమ, మున్సిపాలిటీ ఇతర శాఖల సిబ్బందిని సమకూర్చడం జరిగిందని, రెండు రోజుల పాటు (సోమవారం, మంగళవారం) సిబ్బంది ఇంటింటికీ తిరిగి, ఇంకా ఎవరైనా పోలియో చుక్కలు వేసుకోనివారు ఉంటే గుర్తించి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. మూడు రోజులపాటు జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన వెల్లడించారు. వైద్యారోగ్యశాఖతో పాటు ఐసీడీఎస్, విద్య, పురపాలక, సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమ అధికారి డాక్టర్ ప్రమీల, డాక్టర్ లక్ష్మీ లోహిత, ఆరోగ్య పర్యవేక్షకులు తాళ్లూరి శ్రీకాంత్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేపు, ఎల్లుండి ఖమ్మంజిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

**ఖమ్మం ప్రతినిధి మార్చి 3 ప్రజా జ్యోతి** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఈనెల 4,5వ తేదీల్లో ఖమ్మంజిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఈనెల 4వ తేదీన ఉదయం 10గంటలకు ఖమ్మం బైపాస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన వరలక్ష్మి షోరూం ప్రారంభోత్సవ వేడుకలో ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. 11గంటలకు సత్తుపల్లిలోని ఎం.ఆర్ గార్డెన్స్ లో జరిగే జిల్లా, నియోజకవర్గస్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో పాల్గొంటారన్నారు.



అదేవిధంగా మధ్యాహ్నం రెండు గంటల నుంచి అక్కడే జరిగే సత్తుపల్లి మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్ సమావేశంలోనూ పాల్గొంటారని పేర్కొన్నారు. సాయంత్రం ఐదుగంటలకు వైరా నియోజకవర్గంలో జరిగే పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొంటారని తెలిపారు.ఐదవ తేదీన,ఉదయం 10గంటలకు నేలకొండపల్లి మండలం ముజ్జుగూడెంలో వెటర్నరీ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారన్నారు. 10.30గంటలకు తిరుమలాపురంలో గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. 10.45గంటలకు అక్కడే గృహజ్యోతి పథకాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. 11.00గంటలకు రామచంద్రపురంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. 11.30గంటలకు నేలకొండపల్లిలో గ్రంథాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. 12.00గంటలకు అక్కడే నూతనంగా నిర్మించిన మోడల్ డిగ్రీ కళాశాల భవనాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం సాయంత్రం నాలుగుగంటలకు డోర్నకల్ నియోజకవర్గంలో జరిగే పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొంటారని పేర్కొన్నారు. కావున ఆయా నియోజకవర్గాల్లో జరిగే కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# ధరణి సమస్యల డ్రైవ్ కార్యక్రమాన్ని పరిశీలించిన ఆర్డీవో

**బోనకల్, మార్చి 03,ప్రజాజ్యోతి:**



ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టిసారించింది. శుక్రవారం నుంచి ఈ నెల 9 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆదివారం మండలంలో జరుగుతున్న ధరణి సమస్యల డ్రైవ్ కార్యక్రమాన్ని ఆడియో గణేష్ పర్యవేక్షించారు.మండల వ్యాప్తంగా 22 గ్రామాల్లో గల ఎన్ని సమస్యలు పెండింగ్లో ఉన్నాయి వాటిని ఏ విధంగా పరిష్కరించాలో తెలియపరిచారు. ఈనెల 9లోగా స్పెషల్ డ్రైవ్లు నిర్వహించి, మండలాల వారీగా దరఖాస్తులను పరిష్కరించాలని ఆయన నిర్దేశించారు. మండల వ్యాప్తంగా గ్రామాలకు మూడు బృందాలను ఏర్పాటు చేసినట్లు తహసిల్దార్ పేర్కొన్నారు.. స్పెషల్ డ్రైవ్లలో ప్రతి దరఖాస్తును పరిష్కరించాలని తహసిల్దార్ కు ఆదేశించారు.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఒక దరఖాస్తును ఆమోదించినా తిరస్కరించినా అందుకు కారణాలను సంభందిత అధికారులు స్పష్టం చేయాలని అన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం కాలయాపన లేకుండా అధికారులకు స్పష్టమైన గడువు అంటే తహసీల్దార్ ఏడు రోజులోగా పూర్తీ చేయాలనీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్,గిరిధావర్ గోగులోతు లక్ష్మణ్ ఉన్నారు.

## ఐఐఎహెటి ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేసిన పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి

**ఖమ్మం కార్పొరేషన్ మార్చి 3 ప్రజాజ్యోతి**



తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం జాతీయ చేనేత సాంకేతిక సంస్థ ఐఐఎహెటి మంజూరు చేసినందుకు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి హర్షం వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ దీని మంజూరుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , టెక్స్టైల్ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావుకు మరియు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు . ఐఐఎహెటి ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు సాంకేతిక కోర్సులు డిజైనింగ్ మార్కెటింగ్ మరియు బిజినెస్ నైపుణ్యం మెరుగుపరచుకోవడానికి ఉపయోగపడుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు , ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు పెండెం జనార్దన్ , బండారు శ్రీను , యువజన విభాగం అధ్యక్ష కార్యదర్శులు పులిపాటి సంపత్ కుమార్ , చందా వీరభద్రం , ఉద్యోగ విభాగం అధ్యక్ష కార్యదర్శులు రచ్చ శ్రీనివాస్ , మోరం మధు , రిటైర్డ్ ఉద్యోగ విభాగం అధ్యక్ష కార్యదర్శులు దుస్సా సత్యనారాయణ , పిల్లలమర్రి కొండలరావు , మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు గద్దం సునీత , ఇంజమూరి సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేసిన పూర్వ విద్యార్థులు

**ప్రజాజ్యోతి ఏన్కూరు**



ఏన్కూరు గురుకుల పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ఆదివారం అల్యూమిని పూర్వ విద్యార్థులు పరీక్ష సామాగ్రిని అందజేశారు. పరీక్ష ప్యాడ్లు, పెన్నులను సుమారు 80 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలకు ఉన్న పేరు ప్రతిష్టలను ఇంకా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. లక్ష్యసాధన కోసం నిరంతరం శ్రమించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ తుడి శ్రీనివాసరెడ్డి, పూర్వ విద్యార్థులు పి కృష్ణారావు, వి భాస్కర్, సిహెచ్ వెంకన్న, కె ప్రవీణ్ కుమార్, జి కృష్ణయ్య, జి భాస్కర్, వి సురేష్ బాబు, పి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలి

### ఎంపిపి సామినేని హరిప్రసాద్



ముదిగొండ మార్చి 03(ప్రజాజ్యోతి) జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ముదిగొండ, వల్లభి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎంపిపి సామినేని హరిప్రసాద్,వల్లభిలో ఎంపిటిసి సభ్యులు బిచ్చాల బిక్షం లాంఛనీయంగా ప్రారంభించారు. ఈసందర్భంగా వారు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు.అనంతరం ఎంపిపి సామినేని హరిప్రసాద్ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరాలలో పిల్లలందరికీ బాధ్యతగా ప్రతి ఒక్కరు పోలియో చుక్కలు వేయించాలన్నారు.ఈకార్యక్రమంలో వైద్యాధికారులు అంకం అరుణాదేవి,కె ధర్మేంద్ర, వైస్ఎంపిపి మంకెన దామోదర్,తాసిల్దార్ ఎర్రపాటి రామారావు,ఎంపిఓ పి సూర్యనారాయణ, జడ్పిటిసి సభ్యురాలు పసుపులేటి దుర్గ,సిహెచ్ఓ గుండాల దుర్గమల్లేశ్వరి,సూపర్వైజర్స్ లత, సరోజిని,రవికుమార్,పిహెచ్ఎన్ స్టాఫ్ నర్స్ లు, ఏఎన్ఎంలు,ఫార్మసిస్టు,వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## టాస్క్ ఫోర్స్ దాడులు

### 40 క్వింటాలు రేషన్ బియ్యం పట్టివేత



ముదిగొండ మార్చి 03(ప్రజా జ్యోతి) మండలపరిధిలో పెద్దమండవలో డీలర్ల వద్ద 40 క్వింటాలు రేషన్ బియ్యం కొనుగోలు చేసి అక్రమంగా ట్రాలీ ఆటోలో తరలిస్తుండగా టాస్కోఫోర్స్ పోలీస్ అధికారులు దాడులు చేసి పట్టుకొని సిజ్ చేసి బియ్యాన్ని స్వాధీనం చేసుకొని పౌర సరఫరా శాఖ అధికారులకు అప్పజెప్పారు.

## సత్తుపల్లి బస్టాండ్ ఆవరణలో చేనేత హస్తకళ ప్రదర్శన




సత్తుపల్లి, మార్చి3:(ప్రజాజ్యోతి) సత్తుపల్లి పట్టణంలో బస్టాండ్ ఆవరణలో రాయల్ క్రాఫ్ట్ బజార్ చేనేత మరియు హస్తకళ ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శన మండల పరిధిలోని గ్రామస్తులను బాగా ఆకట్టుకుంటుంది. ఈ ప్రదర్శనలో చేనేత వస్త్రాలు, అందమైన చెక్క బొమ్మలు, పింగాణి వస్తువులు, లేడీ ఎంపోరియం చూపరులకు ప్రత్యేక సహకర్షణగా నిలిచాయి. ఈ ప్రదర్శన ఆదివారం నుండి వచ్చేనెల 20 తారీకు మాత్రమే ఉంటుందని క్రాఫ్ట్ మేనేజర్ ధనరాజ్ తెలిపారు.

# తెలంగాణ గురుకుల డిగ్రీ లెక్చరర్‌గా పేదింటి బిడ్డ ఎంపిక



ముదిగొండ మార్చి 03(ప్రజా జ్యోతి) మండలపరిధిలో వల్లభి గ్రామానికి చెందిన సూరపల్లి సీతారాములు కోటమ్మ దంపతుల రెండో కుమారుడు సూరపల్లి జయప్రకాశ్ నారాయణ ఇటీవల గురుకుల బోర్డు ప్రకటించిన డిగ్రీ లెక్చరర్ ఫలితాలలో 7 వ ర్యాంకు సాధించి తెలుగు డిగ్రీ లెక్చరర్ ఉద్యోగం సాధించారు.జయ ప్రకాష్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆచార్య చింతకింది కాసిం పర్యవేక్షణలో"పద్యకవిత్వం"పై పరిశోధన చేస్తున్నారు.

బాల్యం నుండే వీరికి తెలుగు సాహిత్యంపై అభిరుచి కావడంతో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎంఏ తెలుగు పూర్తి చేశారు.2023లో రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర్య సాజన్ మీదుగా యూనివర్సిటీ స్థాయి ఎంఏ తెలుగు గోల్డ్ మెడల్ అందుకున్నారు. అంతేగాక జయప్రకాష్ నారాయణ యూజిసి జెఆర్ఎఫ్ ఫెలోషిప్ సాధించి ఉస్మానియా విశ్వవిద్యాలయ పిహెచ్డి ప్రవేశ పరీక్ష రాసి, పిహెచ్డిలో అడ్మిషన్ పొందారు.పిహెచ్డి జాయిన్ అవగానే గురుకుల బోర్డు డిగ్రీ లెక్చరర్ పరీక్ష రాసి తొలి ప్రయత్నంలోనే ఉద్యోగం సాధించారు. జయప్రకాష్ పరిశోధన మాత్రమే కాక,ఓయూ సాహిత్య వేదిక కార్యదర్శిగా కూడా వీరు పనిచేస్తూ అనేక సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తూ,సాహిత్య వ్యాసాలు రాస్తూ,సాహిత్య చైతన్యం కలిగిస్తున్నారు.అనేక కష్టనష్టాలకోర్చి జీవితంలో గొప్ప స్థాయికి చేరిన జయప్రకాష్ నారాయణ జీవితం ఆదర్శవంతమైనది.వీరి తాత సూరపల్లి లక్ష్మీపతి కూడా స్వాతంత్ర సమరంలో పాల్గొని ప్రభుత్వ గుర్తింపు పొందారు.తండ్రి సూరపల్లి సీతారాములు మలిదశ తెలంగాణ ఉద్యమంలో సొంత డబ్బుతో పాల్గొని తెలంగాణ సాధనకు పాటుపడ్డారు.నిరుపేద రైతుకూలీ కుటుంబ నుండి వచ్చి,తెలుగు సాహిత్యంలో పరిశోధన చేస్తూ,ఉద్యోగం సాధించటం పట్ల గ్రామస్థులు,కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేశారు.సోమవారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో జయప్రకాష్ నారాయణ ఉద్యోగ నియామకపత్రం అందుకోనున్నారు.

# ప్రకాశరావు ఆశయాలను కొనసాగిద్దాం

### సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్



బోనకల్, మార్చి 03, ప్రజాజ్యోతి: పేద ప్రజల అభ్యున్నతి కోసం, బడుగు బలహీన వర్గాల బాగుకోసం సర్వస్వాన్ని త్యాగం చేసిన ప్రకాశరావు ధన్యజీవి అని సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని మేఘ శ్రీ హస్పటల్ నూతన బిల్డింగ్ ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దీనితో పాటు ప్రతి నెల మొదటి ఆదివారం బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం నిర్వహించే బిపి, షుగర్, కంటి ప్రత్యేక క్యాంపుకు నేటికి విజయవంతంగా 42వ క్యాంపు చేరింది. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా పోటు ప్రసాద్ పాల్గొని మేఘశ్రీ హస్పటల్ నూతన బిల్డింగ్ ను ప్రారంభించి, క్యాంపును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మధిర తాలుకాలో కమ్యూనిస్టు ఉద్యమ బలోపేతం చేయడంలో తూము ప్రకాశరావు కృషి ఎనలేనిదన్నారు. కలకోట, రాయన్నపేట దళితులు ఆర్థికంగా ఎదిగేందుకు కలకోట చేపల సోసైటీ దళితులకు చెందేలా పోరాటం చేసి, ఆ పోరాటంలో సఫలికృతమయ్యారని, బంజర భూములకు పేదలకు దక్కేలా భూపోరాటం చేశారన్నారు. ప్రకాశరావు మరణించి నేటికి 41 సంవత్సరాలు అవుతున్నా, ఈ ప్రాంత ప్రజలు గుండెల్లో నేటికి చిరస్మరణీయుడిగా నిలిచారన్నారు. ఆయన ఆశయాలను బత్తినేని చారిటబుల్ ట్రస్ట్, ఆయన కుటుంబీకులు, సిపిఐ మండల సమితి కొనసాగించడం అభినందనీయమన్నారు. బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్, నారాయణపురం సహకార సంఘం అధ్యక్షులు: బత్తినేని నాగప్రసాదరావు, వారి సతిమణి బత్తినేని నీరజలు మాట్లాడుతూ.. బిపి, షుగర్ వ్యాధులుతో వాధపడుతున్నవారు వైద్యకోసం ఖమ్మం, ఇతరత్ర పట్టణాలకు వెళ్లి వైద్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని, వీరికి నెలకు వేల రూపాయలు ఖర్చు అవుతుందన్నారు. పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలనే సద్భుద్దేశ్యంతో బిపి, మగర్, కంటి ప్రత్యేక క్యాంపును రూపొందించి ప్రతి నెల మొదటి ఆదివారం నిర్వహిస్తున్నామన్నారు. మండల ప్రజలు ఈ క్యాంపును సద్వినియోగించుకోవాలని సూచించారు. ప్రముఖ వైద్యులు పారుపల్లి గొర్కె తనయులు, ప్రముఖ ఎముకలు, కీళ్ల వైద్యనిపుణులు పారుపల్లి నిశాంత్ మాట్లాడుతూ... నేటి ఉరుకుల పరుగుల జీవితంలో మన అలవాట్లు అనేక అనారోగ్య సమస్యలకు దారితీస్తున్నాయన్నారు. పిల్లలు మొదలు యువత, మధ్య వయస్సు వారిపై వివిధ రూపాల్లో ప్రభావాన్ని చూపిస్తున్నయని తెలియజేశారు. మిగత శరీర అవయవాల మాదిరిగానే ఎముకలు, కీళ్లు ఎంతో ప్రాధాన్యత చోటుచేసుకున్నాయన్నారు. వయస్సు పెరిగే కొద్ది శరీరంలో కాల్షియం స్థాయిలు తగ్గుతాయని, చిన్న ప్రమాదాలకే ఎముకలు విరగడం జరుగుతుంచన్నారు. ప్రతి - సంవత్సరానికొకసారి వైద్య పరీక్షలు చేయించుకొని వైద్యులను సంప్రదించడం వల్ల చాలా అనారోగ్య సమస్యల నుండి బయట పడవచ్చన్నారు. ఈ వైద్య క్యాంపులో మేఘశ్రీహస్పటల్ ప్రముఖ జనరల్ వైద్య నిపుణులు డి సాయికుమార్ బిపి, షుగర్ వైద్య సేవలు అందించగా, ఎన్వి రావు డెంటల్ మల్టీస్పెషాలిటీ ప్రముఖ దంత వైద్యనిపుణులు జంగా నిఖిల్ కుమార్, నోటిలో పుండ్లు, మచ్చలు, క్యాన్సర్ నిర్ధారణ వైద్య నిపుణులు వైద్య నలమల్ల శిల్పలు వైద్య సేవలు అందించారు. నేత్ర హైకేర్ వైరా శ్రీకాంతే కంటి సంబంధిత పరీక్షలు నిర్వహించి, అతి తక్కువ ధరలకే కళ్లజోళ్లను అందజేశారు. ఈ క్యాంపును క్యాంప నిర్వాహకులు, ఆర్ఎంపిడబ్ల్యూఏ టిఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు, ఆకెన పవన్, యంగల గిరిలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు బందారుపల్లి వెంకయ్య, ప్రకాశరావు సతిమణి తూము సుశీలమ్మ, ఆయన సోదరి బందారుపల్లి జానకి, సెపేట జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సిపిఐ మండల సహయ కార్యదర్శి జక్కుల రామారావు, ఎలూరి పూర్ణచంద్, ఎలూరి కృష్ణప్రసాద్, బోళ్లప్రసాద్, దా రగాని కృష్ణ, బిళ్ల విశ్వనాథం, ప్రముఖ ప్రజాప్రతినిధులు, మీడియా మిత్రులు, మండల, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ మాదూరి ప్రసాద్

ఖమ్మం కార్పొరేషన్ మార్చి 3 ప్రజా జ్యోతి పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కార్పొరేటర్ మాదూరి ప్రసాద్ అన్నారు.ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక 39 డివిజన్ లో అంగన్వాడి కేంద్రంలో కార్పొరేటర్ మాదూరి ప్రసాద్ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ఎస్.కె హుస్సేన్ బీ , జి .దుర్గాభవాని, రూట్ సూపర్వైజర్ కె.లక్ష్మి ప్రసన్న, అంగన్వాడీ హెల్పర్స్ వి .రుక్మిణి , పి .రేణుక, తదితరులు పాల్గొన్నారు.



## మధిర నియోజకవర్గాన్ని పారిశ్రామికరంగా

# అభివృద్ధి చేయడమే లక్ష్యం

### ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



ఖమ్మం ప్రతినిధి మార్చి 3 ప్రజా జ్యోతి

మధిర నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి రహదారుల నిర్మాణం పూర్తి చేసి, వ్యవసాయ ప్రాంతమే కాక, పారిశ్రామిక ప్రాంతంగా తీర్చిదిద్దుటకు చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖామాత్యులు మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఆదివారం ఉపముఖ్యమంత్రి ఎర్రుపాలెం, మధిర మండలాల్లో పర్యటించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఎర్రుపాలెం మండలం అయ్యవారిగూడెం గ్రామం వద్ద పిడబ్ల్యూడి రోడ్ నుండి బుచ్చిరెడ్డిపాలెం వరకు రూ. 6.50 కోట్లతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన, భీమవరం గ్రామం వద్ద భీమవరం నుండి గోసవీడు వరకు రూ. 15 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు శంఖుస్థాపన, భవానిపురం గ్రామం వద్ద భవానిపురం నుండి కాచవరం వరకు రూ. 16 కోట్లతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన, మధిర మండలం రొంపిమల్ల వద్ద రొంపిమల్ల నుండి యెండుపల్లి వరకు రూ. 2.80 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బి.టి. రోడ్ పనులకు, జాలిముడి గ్రామం వద్ద ఆర్ అండ్ బి రోడ్ నుండి జాలిముడి ప్రాజెక్టు వరకు రూ. 52 లక్షల వ్యయంతో నిర్మించనున్న బి.టి. రోడ్ నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మధిర నియోజకవర్గం వ్యవసాయ ఆధారిత ప్రాంతమని, వ్యవసాయమే కాక పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలనే సత్సంకల్పంతో యెండపల్లి గుట్ట ను పారిశ్రామిక వాడగా తీర్చిదిద్దాలనే చర్యలు చేపట్టామన్నారు. గుట్టను సర్వే చేసి, పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి, యూనిట్ల స్థాపనకు సహాయం అందించనున్నట్లు తెలిపారు. కొద్ది రోజుల్లో పారిశ్రామిక వాడకు భూమి పూజ చేయనున్నట్లు ఆయన అన్నారు. రొంపిమల్ల గ్రామంలో వందశాతం దళితబంధు అమలు చేశారని, మంజూరు పోగా మిగులు మొత్తం జమకు, ఇప్పటికి తీసుకున్న డబ్బుతో చేసిన వ్యాపారం, లాభాలు, లబ్దిదారులు ఏ స్థాయిలో ఉన్నారో పరిశీలించి చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. జాలిముడి ప్రాజెక్టు ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయనున్నట్లు ఆయన అన్నారు. రెండు మండలాలకు త్రాగు, సాగునీరు అందిస్తూ నీటి వనరులు ఎక్కువగా వున్న ప్రాంతంలో పర్యాటక అభివృద్ధి తో, ఈ ప్రాంత పేద, మధ్య తరగతి ప్రజలకు ఒక ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించి, వారు సేదదీరే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజలు కోరుకున్న ఇందిరమ్మ రాజ్యం వచ్చినట్లు, ప్రజలకు మంచి పాలన చేసి, పూర్తి స్థాయిలో న్యాయం చేస్తామని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టో లో 6 గ్యారంటీల అమలుకు మాట ఇచ్చినట్లు, ఇచ్చిన మాట ప్రకారం అమలు చేసి తీరుతామన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ 48 గంటల్లోనే రెండు హామీలు అమలు చేశామని, టీఎస్ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ క్రింద రూ. 10 లక్షల వరకు వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం గృహజ్యోతి అమలుకు స్వీకారం చుట్టామన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు గత 10 సంవత్సరాలుగా వడ్డీ లేని రుణాలు లేవని, ప్రభుత్వం ఏర్పడిన డిసంబర్ 7 నుండే వడ్డీ లేని రుణాలు అందజేయుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు. వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థికంగా నిలద్రొక్కుకుంటారని, దీంతో కుటుంబం, గ్రామం, రాష్ట్రం నిలద్రొక్కుకుంటుందని ఆయన తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ను ప్రక్షాళన చేసినట్లు, ఉద్యోగ నియామకాలు పారదర్శకంగా, ఎటువంటి లీకులు లేకుండా కట్టుదిట్టంగా చేపట్టుటకు చర్యలు చేపట్టినట్లు ఆయన అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర నెలల్లోనే 25 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టి, ఉత్తర్వులు, వారి కుటుంబ సభ్యుల సమక్షంలో పండగ వాతావరణంలో అందజేసినట్లు ఆయన అన్నారు. కాంపిటేటివ్ పరీక్షలకు హైదరాబాద్ వెళ్లి, ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా, ప్రతి నియోజకవర్గంలో ఒక అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ను త్వరలో ప్రారంభించనున్నట్లు ఉపముఖ్యమంత్రి అన్నారు. నిష్ణాతులైన అధ్యాపకులచే ఆన్లైన్ ద్వారా తరగతులతో మంచి కోచింగ్ అందిస్తామని ఆయన తెలిపారు. ఇందుకోసం హైదరాబాద్ నగరం నడిబొడ్డున ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవనంలో స్టూడియో నిర్మించి, టెక్నాలజీ సహాయంతో ఆన్లైన్ తరగతులు ముందస్తుగా షెడ్యూల్ తెలియజేసి చేపడతామన్నారు. పిల్లల చదువు కోసం ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను ఏర్పాటుచేస్తామన్నారు. విద్య, వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆయన తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు, ఒకే ప్రాంగణంలో ఒకే కాంపౌండ్ లో ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూళ్ల భవనాలు నిర్మించనున్నట్లు ఆయన అన్నారు. పనులన్నింటికి నిధుల కేటాయింపు ఇప్పటికే చేసినట్లు, ప్రకటించే పథకాల అమలుకు ముందుగానే నిధుల కేటాయింపులు చేస్తున్నట్లు ఆయన అన్నారు. 2018-19 నుండి ప్రభుత్వ ఉద్యోగులకు ఫస్ట్ న జీతాలు లేవని, ప్రభుత్వం మార్చి 1 న సంపూర్ణంగా ఉద్యోగులందరికి ఫస్ట్ నే జీతాలు అందజేసినట్లు తెలిపారు. 3,69,200 మంది రెగ్యులర్, 2,88,000 మంది పెన్షనర్లకు మార్చి 1నే జీతాలు ఇచ్చామన్నారు. రాష్ట్ర ఉద్యోగులను ప్రభుత్వం అర్థం చేసుకుందని, ఉద్యోగులు, ప్రభుత్వం ప్రజల కోసం చేసే కార్యక్రమాలు అలసత్వం లేకుండా అందించాలని, ప్రజలకు జవాబుదారితనంగా పనిచేయాలని ఉపముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, పంచాయతీ రాజ్ ఎస్ఇ చంద్రమౌళి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, పీఆర్ ఇ ఇ వెంకట్ రెడ్డి, ఎష్టిఓ బాబు, ఎర్రుపాలెం ఎంపిపి మెండెం లలిత, ఎంపిడివో సురేందర్, తహసీల్దార్ ఉష శారదా, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో విజయవంతం

ప్రజాజ్యోతిఏన్కూరు.



మండల వ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం అయ్యింది. 96 శాతం పోలియో నమోదు అయినట్లు డాక్టర్ రాములు తెలిపారు. మండలంలో 0 నుండి 5 సంవత్సరాల వయసులోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు 19కేంద్రాలు, రెండు రూట్లు, ఒక మొబైల్ టీం ఏర్పాటు చేశారు. కొత్త మేడేపల్లి వలస గ్రామాల చిన్నారులకు కూడా పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరెం వరలక్ష్మి, ఎంపీడీవో ఎస్ రమేష్, పిహెచ్సి వైద్యాధికారులు రాములు, మౌనిక, సిహెచ్ఓ శివరాజ్,అర్జున్,రమణ, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే

(మొదటిపేజీ తరువాయి)

10 సంవత్సరాలు అధికారంలో ఉన్న గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక గ్రూప్ -1 నోటిఫికేషన్ వేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే టీఎస్పీఎస్సీ ని ప్రక్షాళన చేయడంతో పాటు నోటిఫికేషన్ వేసిన పరీక్ష పేపర్ల లీకేజీ కాకుండా పరీక్షలను చాలా పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించబోతున్నామని చెప్పారు. పేద బడుగు బలహీన పేద మధ్య తరగతి నిరుద్యోగ యువతీ యువకులు పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి నిష్ణాతులైన ఫ్యాకల్టీతో జ్యోతిరావు పూలే ప్రజా భవన్ నుంచి ఉచితంగా కోచింగ్ ఇప్పించడానికి చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం లోని కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్లో విద్యకు పెద్దపీట వేసిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవనాల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఎస్సీ, ఎస్టీ ,బీసీ గురుకుల పాఠశాలలు ఒకే చోట నిర్మాణం చేస్తామని తెలిపారు. కామన్ ప్లేగ్రౌండ్, ల్యాబ్స్ తదితర సౌకర్యాలు కల్పించడంతో పాటు మిని ఎడ్యుకేషన్ హబ్గా డెవలప్ చేయనున్నామని వివరించారు. ప్రపంచ స్థాయిలో పోటీపడే విధంగా విద్యను అందించడమే లక్ష్యంగా విద్యా వ్యవస్థను తీర్చిదిద్దుతామని చెప్పారు. మహిళలకు వడ్డీ లేని రుణాలను నిలిపివేసి గత ప్రభుత్వం మోసం చేసిందని దుయ్యబట్టారు. మహిళలను మహాలక్ష్మిలుగా చూసేటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం డ్వాక్రా మహిళా సభ్యులకు త్వరలోనే వడ్డీ లేని రుణాలను ఇస్తామన్నారు. సంపద సృష్టించడం, సృష్టించిన సంపదను ప్రజలకు పంచడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానమన్నారు.

### యడవల్లిలో పారిశ్రామిక వాడ ఏర్పాటు

మధిర నియోజకవర్గంలో పరిశ్రమలను నెలకొల్పి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి మధిర మండలం యెండుపల్లిలో పారిశ్రామిక వాడను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. యెండుపల్లి గుట్టలను ఇప్పటికే సర్వే చేసి పరిశ్రమల స్థాపన కోసం గుర్తించమని చెప్పారు. యెండుపల్లి పారిశ్రామిక వాడలో పరిశ్రమలు పెట్టడానికి వచ్చేటువంటి పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తామన్నారు. యెండుపల్లి పారిశ్రామిక వాడ అభివృద్ధిలో భాగంగా రొంపిమల్ల నుంచి యెండుపల్లి వరకు బిటి రోడ్డు నిర్మాణానికి 2.80 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశామన్నారు. త్వరలో యెండుపల్లి పారిశ్రామిక వాడకు భూమి పూజ చేస్తామని ప్రకటించారు. జాలిముడి ప్రాజెక్టు ఎడమ, కుడి కాలువల ద్వారా రెండు మండలాలకు త్రాగు, సాగునీరు అందిస్తున్నట్టు తెలిపారు. పేద మధ్య తరగతి ప్రజలు వీకెండ్ సెలవుల్లో ఉల్లాసంగా, ఉత్సాహంగా గడపడానికి జాలుముడి ప్రాజెక్టుని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామన్నారు. జాలముడి ప్రాజెక్టు వద్ద బీటీ రోడ్ నిర్మాణానికి 52 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశామన్నారు. ఎన్నికల్లో మధిర నియోజకవర్గ అభివృద్ధికి ఇచ్చిన ప్రతి హామీని నేరవేరుస్తామన్నారు.

## ధరణి పెండింగ్...

(మొదటిపేజీ తరువాయి)

చేపట్టినట్లు, ఆదివారం కలెక్టర్ సుమారు 510 దరఖాస్తులను పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. దరఖాస్తుల పరిష్కారానికి పటిష్ట కార్యాచరణ చేస్తున్నట్లు ఆయన అన్నారు. దరఖాస్తుల ప్రకారం రికార్డులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేపడుతున్నట్లు ఆయన అన్నారు. మండలాల్లో అధికారులతో బృందాలు ఏర్పాటుచేసామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆయా మండలాల పరిధిలో ధరణి మాడ్యూల్స్ ప్రకారం చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల వారిగా వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఆర్ఐలు, డిటి లతో బృందాలు ఏర్పాటుచేసి, మండల స్థాయిలో తహసీల్దార్లు, డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు, జిల్లా స్థాయిలో కలెక్టర్, ఆపైన సిసిఎల్ఏ వరకు ప్రతి దరఖాస్తు నమోదు చేస్తూన్నట్లు ఆయన అన్నారు. రికార్డుల ప్రకారం క్షేత్ర స్థాయిలో పరిశీలనకు గ్రామస్థాయిలో అర్జీదారుల భూముల వరకు బృందాలు వెళుతున్నట్లు ఆయన తెలిపారు. తహసీల్దార్ల నుండి ఆర్డీవో, అదనపు కలెక్టర్ ల ద్వారా కలెక్టర్ కు సమర్పించిన ఫైళ్లు, పర్యవేక్షకులు క్షుణ్ణగా పరిశీలించి, ఆంగీకారం/తిరస్కరణ విషయమై తగు నివేదికతో కలెక్టర్ కు సమర్పించి, కలెక్టర్ ఆమోదం పిదప ధరణిలో అప్లోడ్ చేస్తారని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో అరుణ, పర్యవేక్షకులు మదన్ గోపాల్, మీనన్, సత్యనారాయణ, రాంబాబు, ఓఎస్డీ నాగేశ్వరరావు, ధరణి కోఆర్డినేటర్ శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.